నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 20 జూన్ 2025


# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్



**రంగారెడ్డి,/చేవెళ్ల జూన్ 19(నినాదం న్యూస్):** ప్రైవేట్ పాఠశాల అక్రమ వసుళ్ళ దోపిడిని అరికట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు.గురువారం మాల రంగారెడ్డి జిల్లా విద్యాధికారి కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్ గారికి ప్రవేట్ పాఠశాల దోపిడిని అరికట్టాలని, మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు,పెన్నులను అమ్ముతూ విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు. యదేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు, అధిక ఫీజులు, అడ్మిషన్ పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలను గుర్తింపును రద్దు చేయకుండా విద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఎంఈఓ, డిఇఓ లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా , పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం అనేక ప్రైవేటు పాఠశాలలో పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్నాయి అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యధికారుల తీరు మారటం లేదని అన్నారు. ఎన్ని సమస్యలను విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని , ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించి, ఈ సంవత్సరమైనా ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులందరికీ పుస్తకాలు, పాఠశాల దుస్తులు సకాలంలో అందించాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే ఎంఈఓ లపై చర్యలు తప్పవులి పౌర సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ఎవరైనా సమాచారం అడిగినా గడువు లోపల సమాచారం అందించాలని, అందించని యెడల ఎంఈఓ లపై తగిన చర్యలు తప్పవని అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు . ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలకు కోసం ఎంఈఓ లో నిరంతరం ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేయాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని కాలరాస్తున్న ప్రైవేటు పాఠశాలల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సర్వ మానవాలికి యోగాతోనే మానసిక ప్రశాంత

- యోగా గురువు శంకరాచారి



**జవహర్ నగర్, జూన్ 19(నినాదం న్యూస్):** సర్వ మానవాళికి యోగా తోనే మానసిక ప్రశాంతతా సిద్ధిస్తుందని,దైనందిక జీవితంతో యోగాను భాగం చేసుకోవాలని యోగా గురువు శంకరాచారి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జవ హర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ శివాలయం సమీపంలో అనిల్ ఆధ్వర్యంలో గురువారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరాచారి మాట్లాడుతూ ఆసనాలు, ప్రాణాయంతోనే ఒత్తిడి దూరం అవుతుందని. యోగా మానవత విలువలకు అద్దంపట్టేలా శాంతి సామరస్యాలకు దోహదపడే శక్తినిస్తుందని అన్నారు. ప్రస్తుతమున్న మొబైల్ ప్రపంచంలో క్రీడలు, యోగాతోనే రోగాలు ధరిచేరవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోగారావు, నరేష్ పటేల్, మహిపాల్ రెడ్డి, వెంకన్న, శ్రీధర్, రమేష్, ప్రసాద్, హరీశ్ రెడ్డి, పద్మారావు, సంతోష్, నర్సింహాయాదవ్, శ్రీనివాస్, మహేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నకిలీ విత్తనాలు పట్టివేత



**చెన్నూర్ జూన్ 19 (నినాదం న్యూస్) :** కోటపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురు వారం జైపూర్ ఏసిపి కార్యాలయంలో వివరా లు వెల్లడించిన జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఒకరిని అరెస్టు చేయగా, ఇద్దరు పరాలలో ఉన్నారు జిల్లాలో నకిలీ విత్తనాల నిర్మూలనే లక్ష్యంగా కోటపల్లి పోలీసులు వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపడుతు న్నారు. ఈనెల 18న సాయంత్రం 6 గంటల సమయంలో నకిలీ పత్తి విత్తనాల గురించి నమ్మదగిన సమాచారం అందుకున్న వారు అంతరాష్ట్ర బ్రిడ్జ్ రాపనపల్లి వద్ద కి వెళ్లగా కారులో తరలిస్తున్న 48.6 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. రవాణా చేస్తున్న నిందితుడు గూడ మనోహర్ రెడ్డి కిష్టాపూర్ గ్రామం, జైపూర్ మండలం, మంచిర్యాల జిల్లా పట్టుకోవడం జరిగింది. పోలీస్ వారిని చూసి 2. చింతవార్ శ్రీనివాస్ సిరొంచ, గడ్చిరోలి జిల్లా, మహారాష్ట్ర వాసి పారిపోవడం జరిగింది, ఇట్టి నకిలీ విత్తనాల విలువ రూ. 1,45,800/-. ఉంటుంది. 1 ను విచారించగ నకిలీ విత్తనాలు నాగపూర్ లో గుర్తు తెలియని వారి వద్ద కొని, -2. చింతవార్ శ్రీనివాస్ సిరొంచ, గడ్చిరోలి జిల్లా, మహారాష్ట్ర, -3. సింగిడివార్ నరేష్, వృత్తి వ్యవసాయం, మద్దికుంట గ్రామం, సిరొంచ, గడ్చిరోలి జిల్లా, మహారాష్ట్ర వారు నకిలీ పత్తి విత్తనాలను మంచిర్యాల జిల్లా మరియు మహారాష్ట్ర లో విక్రయించి అధిక లాభం పొందాలి అనుకొన్నారు. 2018 సం.లో జైపూర్ పోలీస్ స్టేషన్ లో 2025 లో తాండూర్ పోలీస్ స్టేషన్ (550) నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన కేసులో ప్రధాన నిందితుడు. ఈ సమావేశంలో , జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్ గారు, చెన్నూర్ సీఐ దేవేందర్ రావు, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్,కోటపల్లి ఎస్సై రాజేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. నకిలీ విత్తనాలు మరియు నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోటపల్లి ఎస్సై రాజేందర్ మరియు సిబ్బంది పిల్లి శ్రీనివాస్, శ్యామ్ సుందర్, హోంగార్డులు శ్యామ్, తిరుపతి రెడ్డి లను జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించినారు.

# ప్రతి ఒక్క డివిజన్ అన్ని విధాల అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**అల్వాల్, జూన్ 19 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్లోని టెలికాం కాలనీలో పార్కులో లాన్ మరియు పాత్ వే సుమారు లక్ష యాభై వేల వ్యయంతో చేపట్టిన పనులను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి సబిత అనిల్ కిషోర్ గౌడ్ మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, స్థానిక కాలనీవాసుల నాయకుల తో కలిసి ప్రారంభించిన లిమల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి దృష్టికి స్థానిక కాలనీవాసులు పార్కు అభివృద్ధితోపాటు టూల్ రూమ్ నిర్మించాలని, అదేవిధంగా భూదేవి నగర్ లో గల ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ కు వెంకటాపురం టెలికం కాలనీ వెళ్లేందుకు మార్గం పునరుద్ధరించాలని , సీసీ రోడ్లు నిర్మించాలని, కోరారు అందుకుగాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, సీనియర్ సిటిజన్స్ కొరకు స్పోర్ట్స్ మెటీరియల్ త్వరలోనే అందిస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో హార్టికల్చర్ యూ బిడి మేనేజర్ ప్రవీణ, భాస్కర్, కాలనీవాసులు కె.వి.రమణ రెడ్డి, సంజయ్ కిరణ్, ప్రమోద్ కుమార్, బ్రహ్మచారి, జగన్నాథ్ రెడ్డి, పురుషోత్తం రావు, శోభ, సాయి కుమారి, ధనలక్ష్మి, లతా, చంద్రకళ, లక్ష్మి, ఆశ , బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, , మోసిన్,ప్రభాకర్, సురేష్ శంకర్, శ్రీనివాసులు, నేమూరి శ్రీధర్ గౌడ్, శరణ్ గిరి, సూర్య ప్రకాష్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, రాము, సోమయ్య, మనోజ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా, సికిల్ సెల్‌ను పూర్తిగా తొలగించడమే లక్ష్యం

- ఉప కార్యదర్శి గణేష్ నాగరాజన్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 19(నినాదం న్యూస్) :** 2047 వరకు తలసేమియా, సికిల్ సెల్ లను పూర్తిగా తొలగిం చడమే లక్ష్యంగా అందరం సమిష్టిగా పనిచేద్దామని ఉప కార్య దర్శి గణేష్ నాగరాజన్ అన్నారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, తల సేమియా, సికిల్ సెల్ నోడల్ అధికారి డా. వినోద్ లతో కలిసి ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కార్యదర్శి మాట్లాడుతూ 2047 వరకు తలసేమియా, సికిల్ సెల్ ను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు గిరిజన గ్రామాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తా మన్నారు. తల సేమియా, సికిల్ సెల్ తొలగింపు కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా తీసుకోని గిరిజన ప్రాంతాలలో అధికంగా ఉన్నందున గిరి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రతి ఒక్కరికి పౌష్టిక ఆహారం అందిస్తామన్నారు. ఇందులో భాగంగా సికిల్ సెల్ తో పాటు ఇతర వైద్య పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, వైద్య చికిత్సలపై సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. మందులు ఎటువంటి ఉపసమానాన్ని అందించకపోతే శస్త్ర చికిత్స పద్ధతులు సూచించబ డతాయని, మందులు, రక్తమార్పిడి, మూలకణాల మార్పిడి, జీవనశైలి మార్పులు -స్వీయ సంరక్షణ వంటి పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యాధి నియంత్రణ సాధ్యపడుతుందన్నారు. విద్యా సంస్థలలో సికిల్ సెల్ నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు 100 శాతం పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పూర్తి సమన్వయంతో విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రధానమంత్రి ధర్తీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్, వికసిత్ భారత్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని 102 గిరిజన గ్రామాలలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి సముదాయాలకు చెందిన ప్రజల జీవితాలకు భద్రత కల్పించి సికిల్ సెల్ అనీమియా నుండి విముక్తితో పాటు వ్యాధి బారిన పడిన పిల్లలు, కుటుంబాల జీవితాలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్, జుగా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జన్ మన్ పథకం పివిటిజి ల కొరకు, జుగా పథకం గిరిజనులందరికీ వర్తిస్తుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ తల సేమియా, సికిల్ సెల్ ఒక తరం నుండి మరొక తరానికి కొనసాగుతూ ఉంటుందని, స్వీయ నియంత్రణ జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 10 మొబైల్ మెడికల్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, డిసెంబర్ 2023 నుండి జిల్లాలోని అన్ని పివిటిజి గ్రామాలలో ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 16 మంది తల సేమియా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం 19 (నినాదం న్యూస్) :** లోకసభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో సుభాన్ పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, కాంగ్రెస్ నాయకులు బొల్లు కుమార్, తిరుపతి రెడ్డి, రావుఫ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రమేష్, ఏర్పుల శ్రీశైలం,నర్రా శేఖర్, నాగేందర్ నాయక్, రవి నాయక్ భాస్కర్ నాయక్, రవీందర్ నాయక్, రాజు నాయక్, గుత్తి శ్రీను మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది యువ నాయకుడు రాహుల్ గాంధీనే

- జేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, జూన్19 (నినాదం న్యూస్):** దేశంలోని ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడేది యువ నాయకుడు రాహుల్ గాంధీనేని అసమానతలను రూపుమాపడమే తన వ్యక్తిత్వమని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను పుర స్క రించుకొని జవహర్ నగర్ కార్పొరేషన్ లో ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ వేణు, యూత్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, నాయక్ భాస్కర్ పటేల్, అనంతలక్ష్మి, చింత విజయ్, శంకర్, రాజు యాదవ్, సాయి కృష్ణ, సోమేశ్, సరిత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- ఫ్రీ లీగల్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలి
- నీరుకుల్లలో న్యాయ విజ్ఞాన సదస్సు
- జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి



**సుల్తానాబాద్, జూన్ 19 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండా లని, ఫ్రీ లీగల్ సర్వీసును సద్వినియోగం చేసు కోవాలి అని జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో న్యాయ విజ్ఞాన స దస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి మాట్లాడుతూ, స మాజంలో యువత మద్యపానానికి అలవాటై జీ వితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత ను దారిలో పెట్టాల్సిన బాధ్యత ఉందని తెలిపా రు.మహిళలపై వరకట్న వేధింపులకు, మైనర్ బా లికలపై లైంగిక వేధింపులు జరిగితే కఠిన చర్యలు ఉంటా యని ఫోక్సో కేసు వంటివి నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలు న్యాయవాదికి వారి సమస్యలపై ఫీ జులు చెల్లించలేని పరిస్థితి ఉంటే కోర్టులో దర ఖాస్తు చేస్తే సంబంధిత వ్యక్తికి ఎలాంటి డబ్బులు లేకుండా న్యాయ సేవాసాధికారిక సంస్థ ఆధ్వ ర్యంలో వాదించడానికి ఏర్పాటు చేస్తామన్నారు. సీనియర్ సిటిజన్స్ పట్ల వారికి తిండి పెట్టక బా గోగులు చూసు కోకుంటే తల్లిదండ్రులు రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారికి నెలవా రీగా బత్యం చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేస్తారని ఒకవేళ కుటుంబ సభ్యులపై భూమి రి జిస్ట్రేషన్ చేస్తే దానిని రద్దు పరచే అవకాశం కూ డా ఉంటుందని పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాల వల్ల జరిగే గొడవలతో కోర్టుల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా సామరస్యంగా పరిష్కారం చే సుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ వా దులు మామిడిపల్లి శరత్ కుమార్, భాను కృష్ణ, ఝాన్సీ, గ్రామ స్పెషల్ అధికారి సచిన్ కార్యదర్శి సునీత, పొన్నం చంద్రయ్య గౌడ్, దాసరి సతీష్, రమేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం



**కీసర, జూన్19 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సిడిఎంఏ జ్యోష్న, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 3వ వార్డులోని పార్క్ లో బ్లాక్ ప్లాంటేషన్ మొక్కలు నాటారు, విధి కుక్కల నియంత్రణ ఏబిసి కెన్నెల్ సందర్శించి వాటికీ పిల్లలు కనకుండా ఆపరేషన్ చేయాలి అని సూచనలు చేసారు. కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని సందర్శించి అందులో నుండి వేస్ట్ వాటర్ పోవడానికి కాలువలాగా చేయాలని డిఈకి సూచనలు చేశారు. నాగారం మహిళా సంఘాల సమైక్యలతో పరిచయం సమావేశం ఏర్పరిచి మీరు తయారు చేస్తున్న వస్తువుల పైన మీ యొక్క సంఘాల పేర్లు అడ్రస్సులు ఫోన్ నెంబరు పెట్టాలని సంఘాలకు సూచనలు చేశారు, మీరు చేస్తున్న వస్తువులకు వాటి యొక్క ప్రాముఖ్యత గురించి ప్రచారం చేసి మీకు వస్తువులకు అమ్మకాలపై ప్రాధాన్యత చూపెట్టాలని సిడిఎంఏ జ్యోష్న గ్రూప్ సంఘాలకు సూచనలు చేశారు. అదేవిధంగా మహిళ సమాఖ్య, సర్ఫ్ వారి యొక్క వస్తువులను వారు చేసినటువంటి వంటలను ప్రాజెక్టు డైరెక్టర్ సందర్శించి చాలా సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా మురికి కాలువలో రీసెల్టింగ్ వాటర్ ను సందర్శించి రేలింగు, మెస్సు ఫెన్సింగ్ చేయాలని మేడం కోరారు కమిషనర్, ఇది రోడ్ వైడింగ్ పోతుంది, సిడిఎంఏ జ్యోష్న అందులో భాగంగానే మెష్ తీశామని చెప్పారు. అదేవిధంగా వర్తక వ్యాపార లైసెన్సులు కూడా మేడం సందర్శించారు. ప్రభుత్వ స్కూల్లో కూడా సందర్శించి మ్యూరల్ పెయింటింగ్ ను సిడిఎంఏ జ్యోష్న చాలా సంతోషంగా వ్యక్తం చేశారు. అదేవిధంగా నర్సరీలో చెట్లు పెద్దగా మొక్కలు ఉన్నాయి కానీ మీరు ఇండస్ట్రియల్ ఏరియాలో పార్కులు వచ్చిన మొక్కలు నాటారని తెలిపారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ప్రధాన కర్తవ్యం

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ప్రధాన కర్తవ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, శంషిగుడా, హెచ్ ఎంటి శాతవాహన నగర్ కాలనీలలో రూ. 3 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, క్రిస్టియన్ స్మశాన వాటిక, పార్క్ అభివృద్ధి నిర్మాణ పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోకజకర్గంలో చేపట్టే సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను నిర్మిచుకోవడం జరిగినదన్నారు. ఒక కోటి రూపాయలతో క్రిస్టియన్ స్మశాన వాటిక ను సకల సదుపాయాలతో, అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా తీర్చిదిద్దడం జరిగినదన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో పార్క్ లను అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు. ప్రజలు ఉదయం, సాయంత్రం పూట వాకింగ్ చేసుకోవడానికి, ఓపెన్ జిమ్ చేసుకోవడానికి, పిల్లలు వృద్ధులు కాలక్షేపానికి పార్కులు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.